VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 05-03-2024 సంపుటి : 06 సంచిక : 175 పేజీలు : 8 వెల : రూ 3-00

# బయటపడ్డ జగన్ ఫ్యాక్షన్ ముసుగు

**బరితెగింపు చర్యలకు పాల్పడుతున్న జగన్**
**నారా లోకేశ్ ఘాటు విమర్శలు**



అమరావతి,మార్చి4 ఓటమి ఖాయమని తేలిపోవడంతో ముఖ్యమంత్రి జగన్ ముసుగు తీసేసి ఫ్యాక్షనిస్టు పోకడలతో బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ నియంత పోకడలకు తట్టుకోలేక ఇటీవల నెల్లూరు జిల్లాలోని సీనియర్ నేతలంతా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అయితే దాన్ని జీర్ణించుకోలేని సైకో జగన్... టీడీపీ నేతల ఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారని మండిపడ్డారు. మాజీ మంత్రి నారాయణ అనుచరులైన విజేతారెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, ఫ్లై÷నాన్షియర్ గురుబ్రహ్మం ఇళ్లపైకి పోలీసులను పంపి భయానక వాతావరణం సృష్టించారన్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడబోతున్న సమయంలో పోలీసులు.. జగన్ చేతిలో కీలుబొమ్మలుగా మారడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే అని వ్యాఖ్యలు చేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకొని జగన్ తొత్తులుగా మారిన కొంతమంది పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్‌కు ముందే ఆంధ్రప్రదేశ్‌లో అధికారపార్టీ అరాచకపర్వానికి తెరలేపిన నేపథ్యంలో ప్రత్యేక పరిశీలకులను పంపించాలన్నారు. అవసరమైతే కేంద్ర బలగాలను రంగంలోకి దించాల్సిందిగా కోరుతున్నట్లు లోకేష్ వెల్లడించారు.

# నేడు టిడిపి, జనసేనల బిసి డిక్లరేషన్

**ఉమ్మడిగా ప్రకటించనున్న ఇరు పార్టీల నేతలు**
**బిసి డిక్లరేషన్ సభకు భారీగా ఏర్పాట్లు**



అమరావతి,మార్చి4 : బీసీ డిక్లరేషన్‌ను నేటి సభలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ప్రకటిస్తారని ఏపీ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ...టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఏం చేస్తామనేది ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఏపీ నలుమూలల నుంచి పార్టీలకతీతంగా బీసీలు ఈ సభకు భారీగా తరలి రాబోతున్నారని అన్నారు. సుమారుగా మూడు లక్షల మంది ఈ సభకు హాజరవుతారని చెప్పారు. ఈ సభను ఫెయిల్ చేయాలని జగన్ ప్రభుత్వం అన్ని ఆటంకాలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులు అద్దెకు అడిగినా ఇవ్వకుండా ఆటంకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా కాలినడకనైనా బీసీలు తరలివస్తారని చెప్పారు. ఐదుగురు రెడ్లకు రాష్ట్రాన్ని జగన్ పంచారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇదిలావుంటే తాడేపల్లిగూడెం జెండా సభ తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ కలిసి మరోసారి సభలో పాల్గొంటున్నారు. రెండుపార్టీలు ఉమ్మడిగా కలిసి నిర్వహిస్తున్న జయహో బీసీ సమావేశంలో ఇద్దరూ కలిసి బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నారు.మొదట పవన్ కల్యాణ్ ఈ సభకు హాజరవడంపై స్పష్టత లేదు. ఇతర కార్యక్రమాలేమీ లేకపోవడంతో తాను కూడా జయహో బీసీకి హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసం పవన్ కల్యాణ్.. మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో యనమల రామకృష్ణుడు అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం జరిగింది. జనసేన కూడా ఈ డిక్లరేషన్ కమిటీలో భాగంగా ఉంది. ఇందులో టీడీపీ నేతలు యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్ర, అనగాని సత్యప్రసాద్, పంచుమర్తి అనూరాధ, బండారు సత్యనారాయణమూర్తి, రామారావు, గౌతు శిరీష, బీకే పార్థసారథి, కొనకళ్ల నారాయణ, గుంటుపల్లి నాగేశ్వరరావు, నిమ్మల కిష్టప్ప, రవికుమార్, జనసేన నేతలు బోనబోయిన శ్రీనివాసయాదవ్, పీ మహేశ్, చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు. బీసీ డిక్లరేషన్ లో పొందుపర్చాల్సిన అంశాలపై చర్చించారు.జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారని బీసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిక్లరేషన్ ఉంటుందన్నారు. జగన్ చేసిన మోసం నుండి కోలుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే టీడీపీ లక్ష్యమని.. స్పష్టం చేశారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారీ సభ ఏర్పాటు చేశారు. అందులో డిక్లరేషన్ ను ప్రకటించారు.

## ఇస్రో చీఫ్ సోమనాథ్‌కు క్యాన్సర్.. ఆదిత్య ఎల్-1 ప్రయోగం రోజే నిర్ధారణ

హైదరాబాద్ ,భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఆదిత్య-ఎల్ 1 లాంచ్ రోజున తనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయినట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.తార్మాక్ మీడియా హౌస్‌కి ఇచ్చిన మలయాళ ఇంటర్వ్యూలో ఇస్రో చీఫ్ సోమనాథ్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 మిషన్ ప్రయోగ సమయంలో కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తాయని సోమనాథ్ తెలిపారు. అయితే, ఆ సమయంలో క్యాన్సర్ ఉందనే విషయం తనకు స్పష్టంగా తెలియదని, దాని గురించి స్పష్టమైన అవగాహన కూడా లేదని చెప్పుకొచ్చారు.



ఆదిత్య ఎల్-1 మిషన్ ప్రయోగించిన రోజు ఉదయం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. అప్పుడే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహోద్యోగులు షాక్‌కు గురైనట్లు సోమనాథ్ చెప్పుకొచ్చారు.ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించినట్లు చెప్పారు. శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి బయటపడిన తర్వాత తొలుత కాస్త కంగారు పడినట్లు చెప్పారు. అయితే క్యాన్సర్‌కు చికిత్స ఉందన్న విషయంపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందన్నారు.

## అమరావతి రైతులను ముంచిన బాబు

**రియల్ మాఫియాను సృష్టించారు: ఆళ్ల**

గుంటూరు,మార్చి4 : అమరావతి రైతులను చంద్రబాబు నాయుడే నట్టేట ముంచారని మంగళగగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. అమరావతిని భ్రమరావతిని చేసింది చంద్రబాబేనని మండిపడ్డారు. అమరావతిలో నాలుగు బిల్డింగ్‌లు కట్టి, రాజధానిగా చంద్రబాబు ప్రచారం చేశారని, గత టీడీపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కై దోచుకుందన్నారు. భవిష్యత్ లో మళ్లీ సమస్యలు రాకుండా అన్ని ప్రాంతాలని సమానంగా అభివృద్ధి చేయాలని సీఎం వైఎస్ జగన్ భావిస్తున్నారు. గతంలో అభివృద్ధి ఒక్క హైదరాబాద్‌కే పరిమితమైంది.అన్ని జిల్లాలు.. అన్నిప్రాంతాలని అభివృద్ధి చేయాలనేది సీఎం వైఎస్ జగన్ ఆలోచన. రైతులకి అన్యాయం జరగనివ్వమని మొదట నుంచి మా ప్రభుత్వం చెబుతోంది. రాజధాని విషయంలో చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. అమరావతిని అభివృద్ధి చేయకుండా చంద్రబాబు కాలయాపన చేశారని పేర్కొన్నారు.



## భవనాలు తాకట్టు పెట్టకుండా రుణాలు ఇస్తారా

**సచివాలయ భవన తాకట్టుపై టిడిపిది గోలే**
**ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శలు**



గుడివాడ,మార్చి4( : ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను మాజీ మంత్రి కొడాలి నాని తిప్పికొట్టారు. ఆస్తులు తాకట్టు పెట్టకుండా బ్యాంకులు అప్పులు ఎలా ఇస్తాయని ప్రశ్నించారు. సచివాలయాన్ని తాకట్టు పెట్టారని చంద్రబాబుకు గగ్గోలు పెడుతున్నారని.. నేడు రాష్ట్ర అప్పులు 4లక్షల కోట్లు ఉంటే దులో 2.50లక్షల కోట్లు చంద్రబాబు చేసినవేనన్నారు. ఏ ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టకుండానే.... చంద్రబాబు రెండున్నర లక్షల కోట్లు అప్పు చేశారా అని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైనప్పుడు.... ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులకు తాకట్టు పెట్టడం మామూలేనని స్పష్టం చేశారు. సచివాలయం అనేది పది ఎకరాల ఆస్తి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రత్యేకించి ఏ ఆస్తులు తాకట్టు పెట్టాలో అన్న విషయం రాజ్యాంగంలో ఏమైనా రాశారా అని ప్రశ్నించారు. ప్రజల అవసరాల కోసం...ప్రభుత్వ వేసులుబాటును బట్టే ఆస్తులు తాకట్టు పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. జగన్ తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదని.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని చంద్రబాబు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర సచివాలయం తాకట్టు పెట్టడంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికి ఎంత అవమానకరం.. ఎంత బాధాకరం.. ఎంత సిగ్గు చేటు అని అన్నారు. ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయలాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమా? అని ప్రశ్నించారు. రూ.370 కోట్లకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక రాష్ట్ర పాలనా కేంద్రాన్ని, తాకట్టు పెట్టడం అంటే ఏంటో ఈ ముఖ్యమంత్రికి తెలుసా? అని ప్రశ్నించారు. నువ్వు తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదని.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని అన్నారు. ఈ మేరకు చంద్రబాబు ఎక్స్ లో పోస్ట్ చేశారు. అయితే సచివాలయాన్ని తాకట్టు పెట్టారన్న వార్తలను ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ఖండించింది.

## పికె వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

**ప్రశాంత్ వ్యాఖ్యలు అర్థరహితం అన్న వైసిపి**
**రాజకీయ బిచ్చగాడు అంటూ మంత్రుల ధ్వజం**

విశాఖపట్నం,మార్చి4 : ఏపీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చేసిన కామెంట్లు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. 2024 ఎన్నికల్లో ఏ పార్టీ గెలవబోతుందన్న అంశంపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలు ఏపీలో రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. పీకే వ్యాఖ్యలను ప్రతిపక్ష టీడీపీ, జనసేన కూటమికు అనుకూలంగా సోషల్ మీడియాలో విస్తృతంగా సర్కులేట్ చేసుకుంటుండగా అధికార వైసీపీ పీకే వ్యాఖ్యలను తిప్పి కొడుతోంది. పీకే వ్యాఖ్యలకు కౌంటర్ గా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కౌంటర్లు ఇస్తున్నారు. ముఖ్యంగా ఏపీ మంత్రులు పీకేపై తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రశాంత్ కిషోర్ ఏమైనా మాయల ఫకీరా అని ప్రశ్నిస్తున్నారు. బిహార్‌లో రాజకీయ పార్టీ పెట్టి, వివిధ పార్టీలకు పొలిటికల్ వ్యూహకర్తగా పని చేస్తున్న ప్రశాంత్ కిషోర్ కు ఏపీ రాజకీయాలతో ఏంటి సంబంధం అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఒక కాన్లేవ్ లో ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ రాదంటూ చేసిన ప్రకటనపై మంత్రి అమర్నాథ్ ఘాటుగా స్పందించారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ.. బిహార్లో ప్రశాంత్ కిషోర్ ఓటమిపాలు అవుతాడు అన్నది మా నమ్మకం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి చిత్తుగా ఓడిపోతుం దనేది పేదవాడి ఫీలింగ్ అని అమర్నాథ్ చెప్పారు. ప్రశాంత్ కిషోర్ మాటలను ఎవరు పరిగణలోకి తీసుకోరని, ఈ రాష్ట్రంలో ఉన్న పేదవాళ్ళ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటారని అమర్నాథ్ స్పష్టం చేశారు.

## దమ్ముంటే ఫ్యాక్షన్ కేసులెన్నో నిరూపించు

**ఆర్థికమంత్రి బుగ్గనకు కోట్ల సవాల్**

నంద్యాల,మార్చి4( ): దమ్ముంటే ఫ్యాక్షన్ కేసులెన్నో నిరూపించాలని ఆర్థికమంత్రి బుగ్గనకు కోట్ల సవాల్ విసిరారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై డోన్ టీడీపీ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... 'మీకు దమ్ముంటే రాజకీయం చేయండి. పోలీసులను అడ్డుపెట్టుకొని డోన్ నియోజకవర్గం వ్యాపారులు, మైనింగ్ పారిశ్రామికవేత్తలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం మంచిది కాదు. జగన్ కంటే నా పైన ఫ్యాక్షన్ కేసులు ఎక్కువ ఉన్నాయా?' దీనికి బుగ్గన సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. గతంలో కేఈ కృష్ణమూర్తి, తాము ఫ్యాక్షన్ రాజకీయాలు ఎదుర్కొన్నాం అంతేగాని ఫ్యాక్షని ప్రోత్సహించలేదన్నారు. బుగ్గన రాజకీయాల్లోకి నిన్న మొన్న వచ్చావ్ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉన్నావా? డోన్ నియోజకవర్గం గురించి నీకేం తెలుసు నీ పార్టీలోకి రాకుంటే టీడీపీ శ్రేణులపైన అక్రమ కేసులు పెట్టిస్తున్నావ్. దమ్ముంటే నాపైన ఫ్యాక్షన్ కేసులు ఎన్ని ఉన్నాయో బుగ్గన నిరూపించాలి. మీ ముఖ్యమంత్రి జగన్‌పై ఎన్ని కేసులు ఉన్నాయో నిరూపిస్తాను. కేఈ కృష్ణమూర్తి, కోట్ల సుజాతమ్మ డోన్ నియోజకవర్గంలో వేల కోట్ల అభివృద్ధి చేశారు. నా పైన ఫ్యాక్షన్ కేసులు నిరూపిస్తే నేను రాజకీయం వదిలేస్తా . మీ పైన కేసులు నిరూపిస్తాం మీరు పాలిటిక్స్ వదిలేస్తారా అంటూ కోట్ల ఛాలెంజ్ విసిరారు.

## ఐప్యాక్‌కి పీకేకు సంబంధం లేదు: మంత్రి జోగి రమేష్

విజయవాడ: ఒక పీకే(పవన్ కల్యాణ్) అయిపోయాడు.. ఇప్పుడు ఇంకొక పీకే(ప్రశాంత్ కిషోర్) వచ్చాడంటూ.. మంత్రి జోగి రమేష్ విసుర్లు విసిరారు. తాజాగా ఏపీ రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.."ప్రశాంత్ కిషోర్‌కి అసలు ఆంధ్రాలో టీమ్ ఉందా?.. అతను సర్వేలెప్పుడు చేశాడు?. ఐ ప్యాక్ కి ప్రశాంత్ కిషోర్ కి సంబంధం లేదు. ఎల్లో మీడియాలో డబ్బాలు కొట్టేందుకు ఆయనేవో రెండు మాటలు మాట్లాడాడు. ప్రశాంత్ కిషోర్ పెట్టిన పార్టీ ఏమైంది?. ప్రశాంత్ కిషోర్ ని ఎవరూ పట్టించుకోరు. టీడీపీ రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌నే పీకే చదువుతున్నారు" అంటూ విమర్శలు గుప్పించారు... 'చంద్రబాబు ఆడిస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఎంతంది పీకేలు వచ్చినా, చంద్రబాబు వచ్చినా జగన్ గెలుపును ఆపలేరని.. జగనన్న పాలనను ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార'ని మంత్రి జోగి రమేష్ అన్నారు.



# సంపాదకీయం

మంగళవారం 05-03-2024

## ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ఎత్తులు !

సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. ఈ ఫలితాలు సార్వత్రిక ఎన్నికలపై పెద్దా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. తాజా పరిస్థితులు, బిజెపి వేస్తున్న అడుగులు మరోమారు విజయంపై ధీమాలో కమలనాథులు ఉన్నారు. బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలతో పాటు, సార్వత్రిక ఎన్నికలు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేక పోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉ ందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో పనిచేసి 8 అసెంబ్లీ సీట్లను సాధించింది. అందుకే తెలంగాణపై వచ్చే ఎంపి ఎన్నికల కోసం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాని మోడీ ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చడంలో ఔచిత్యం కూడా ఇదే. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉ ంది. ఇక లిక్కర్ స్కామ్‌లో దూకుడు వెనక ఎమ్మెల్సీ కవితను కూడా ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. అటు ఎపిలోనూ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడిని చేర్చడం ద్వారా అక్కడా రాజకీయ లబ్ది పొందే ప్రయత్నాల్లో బిజెపి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌నకు డిప్యూటి సీఎం మనీష్ సిసోడియా సహకరించారని, సౌత్ గ్రూపులో కవిత కూడా ఉందని ఈడీ, సీబీఐలు చార్జ్ షీట్స్ కూడా దాఖలు చేశాయి. సిసోడియా ఆఫీసులోనే కొత్త మద్యం పాలసీ డ్రాఫ్ట్ తయారైందని సీబీఐకి పక్కా ఎవిడెన్స్ దొరికినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో కవిత అరెస్ట్ తప్పదని బీజేపీ వర్గాలు బలంగా వాదిస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ పొత్తు తప్పకపోవచ్చన్న సంకేతాల కారణంగా దానిని నిర్వీర్యం చేయడం ద్వారా కాంగ్రెస్‌తో తలపడాలిన బీజేపీ యోచిస్తోంది. . కవిత అరెస్ట్ అయితే రాష్ట్రంలో బీజేపీ పుంజుకుంటుందా... బీఆర్ఎస్ అడ్వాంటేజ్ తీసుకుంటుందా, కాంగ్రెస్–బీఆర్ఎస్ కలిస్తే బీజేపీకి ఛాన్స్ ఉంటుందా... అన్నది వేరు విషయం. అయితే ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై చర్చించేందుకే అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్ర నాయకత్వాన్ని ఢిల్లీ పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసిచూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇకపోతే ఇటీవలి వరుస ఎన్నికల్లో బిజెపి మరింత బలపడుతుందే తప్ప బలహీనం కావడం లేదు. విపక్షాల్లో అనైక్యతే బిజెపి బలంగా మారింది. ఇండియా కూటమి బలహీనతపైనే జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు ప్రయత్నాలు బలపడడం లేదు. అంతా కాంగ్రెస్ చుట్టే తిరుగుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ చూస్తున్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉ ండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి.

# మహిళలపై జరిగిన అత్యాచారాలు నిరసిస్తూ నారీ శక్తి వందన్

## 500 మంది విద్యార్థినులతో 2 కె వాక్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04-పచ్చిమ బెంగాల్లో సందేశ్ ఖలీ లో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తూ నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని సోమవారం నంద్యాల యందు నిర్వహించినట్టు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కు చేసిన కృషి,సంక్షేమ పథకాలు,సంస్కరణలు,పశ్చిమ బెంగాల్ లో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తూ నారీ శక్తి వందన్ కార్యక్రమం నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దాదాపు 500 మంది విద్యార్థినులతో టౌన్ హాల్ నుంచి శ్రీనివాస సెంటర్,సంజీవ నగర్ గేట్ వరకు 2 కే రన్ కు జండా ఊపి ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతి ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో నారి శక్తి వం దన్ కార్యక్రమంలో భాగంగా 2కె మారథాన్‌భారతీయ జనతా పార్టీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనిత శ్రీనివాసన్, రాష్ట్ర మహిళా మోర్చా నిర్మల కిషోర్ కారు నంద్యాల జిల్లా అధ్యక్షులు బైరెడ్డి శబరి , నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూచనల మేరకు నారీ శక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ 2కె వాక్ కార్యక్రమాన్ని 500 మంది విద్యార్థులతో నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సురవరం గీతామాధురి , నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా నాయకులు మధుర, శ్రీవాణి, సౌజన్య, శ్రీ జ్యోతి పాల్గొన్నారు.. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేడం మురళీధర్ , కశెట్టి కృష్ణమూర్తి , డాక్టర్ ఇంటి ఆదినారాయణ గోపాలకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్ర శేఖర్, శివ సాయి, ఉపేంద్ర , లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,కార్యకర్తలు పాల్గొనడం జరిగినది..

# 36వ వార్డులో 41 మంది ఇళ్లపట్టాలు

## పత్రాల పంపిణీ చేసిన. నాగిని రవిసింగారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04 పేదల చిరకాల కోరికను కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక ఇంటి పెద్దగా, అన్నగా, బిడ్డగా బాధ్యతను తీసుకొని నిరుపేదలందరికి సొంత ఇంటి స్థలాలన్ని కేటాయించి అలాగే ఆస్థలాలను వారి పేరున రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని 36వ వార్డు కౌన్సిలర్ నాగినిరవిసింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం 36-వార్డు పరిదిలోని 41 మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేదలందరికి ఇళ్లు పంపిణీ చేయాలన్న ఒక గొప్ప సదాశయంతో ఇంటి స్థలాలను కేటాయించడమే కాకుండా వారిపేరుమీద ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గతంలో ఏప్రభుత్వం చేయలేదని, తమకు ఇచ్చిన ఇళ్ల రిజిస్ట్రేషన్పత్రాలను తమ పేరున రావడం, భవిషత్తులో అవసరాలను తీర్చేందుకు ఒక భరోసాగా ఉంటాయని లబ్దిదారులు తెలియజేశారు. దశాబ్దాల కాలం నుండి సొంత ఇంటి స్థలాల కోసం ఎదురు చూశామని నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి కృషితో, స్థానిక కౌన్సిలర్ ఎమ్మెల్యే సతీమణి నాగినిరవిసింగారెడ్డి సహకారంతో అందుకోవడం తమ చిరకాల కలతీరిందని లబ్ధిదారులు అన్నారు. .

# పెద్దన్నలా వ్యవహరించండి...

## మోడీని కోరిన రేవంత్



అదిలాబాద్, మార్చి 4 దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా అభివర్ణించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. కేంద్రంలో తాము తీసుకన్న నిర్ణయాలతోనే దేశంలో పాతిక కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు మోదీ. పదేళ్లుగా అనేక రంగాల్లో వృద్ధి బాటలో దూసుకెళ్తున్నామని తెలియజేశారు. లంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు రేవంత్. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమిని సాధించేం దుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు రేవంత్. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయిం చడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతక ముందు మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



ఆళ్ళగడ్డ ప్రతినిధి మార్చి 04 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం మండలం టీ, లింగనీదిన్నె గ్రామం నందు సూపర్ సిక్స్ పథకాన్ని సర్పంచ్ మీసాల లక్ష్మి దేవి ఆధ్వర్యం లో ఆవిష్కరించిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమం నందు నంద్యాల విక్రమ్ రెడ్డీ, మీసాల చిన్నీ క్రిష్ణ, ముడుమేకల శివయ్య, అనకల నారయణ , మీసాల సుధాకర్ ముడుమేకల నాగేంద్ర, కమ్మరి పాండు బద్రి ,వెంకటేశ్వర్లు ,జీడీ ప్రభాకర్ ,బూత్ కన్వీనర్ గనమద్దుల ఓబులేసు , మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా శంఖారావం అనే ప్రోగ్రాం ద్వారా ప్రతి ఇంటికి చేరువై ప్రతి ఒక్కరికి పథకాల గురించి వివరిస్తూ ప్రజలలో చైతన్యం పరిచీ రాబోయే ఎన్నికల్లో నార చంద్ర బాబు నాయుడు గారినీ సీఎం గా మా నియోజక వర్గ ఎమ్మెల్యే గా భూమా అఖిల ప్రియ గారిని అఖండ మైన మెజార్టీ తో గెలుపించుకుంటమానీ తెలియచేయటం జరిగింది..

# సీఎం సమక్షంలో వైయస్సార్ సిపి తీర్థం పుచ్చుకున్న భూమా కిషోర్ రెడ్డి



ముఖ్యమంత్రి సమక్షంలో వైకాపాలో చేరిన భూమా కిషోర్ రెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 04 విభారె న్యూస్ :- ఆళ్ళగడ్డ తాలూకా బిజెపి ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు భూమా వీరభద్రారెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, గంధం భాస్కర్ రెడ్డి, సర్వాయిపల్లె రాజా లతో పాటు తన అనుచర వర్గంతో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు శాసనసభ్యులు గంగుల నాని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర జల వనరుల మండలి సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిక్కుముడి వీడని విజయనగరం

విజయనగరం,మార్చి 4 అధికార, విపక్షాలకు పెద్ద చిక్కుముడిగా మారింది విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక. సిట్టింగ్ ఎంపీని కొనసాగించాలా? కొత్త వారికి చాన్స్ ఇవ్వాలా? అన్న తర్జనభర్జనలో అధికార పార్టీ ఉండగా, సీనియర్లు సీన్ నుంచి తప్పుకోవడంతో కొత్తముఖాల కోసం జల్లెడ పట్టి వెదుకుతోంది టీడీపీ. మరో పది పదిహేను రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నా, రెండు పార్టీల్లోనూ స్పష్టత లేకపోవడమే చర్చకు తావిస్తోంది.విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక అధికార, విపక్షాలకు తలనొప్పిగా మారింది. ఉత్తరాంధ్రలోని కీలక నియోజకవర్గమైన విజయనగరం పార్లమెంట్ స్థానంలో మంత్రి బొత్సకు గట్టి పట్టుంది. గతంలో బొత్స సతీమణి ఝాన్సీలక్ష్మి విజయనగరం ఎంపీగా పనిచేశారు. ఆ తర్వాత టీడీపీ తరఫున సీనియర్ నేత అశోక్‌గజపతిరాజు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ వ్యవహరిస్తున్నారు. ఐతే ఎంపీ బెల్లానకు మరోచాన్స్ వస్తుందా? రాదా? అన్న చర్చ జరుగుతోంది.2009లో ఏర్పాటైన విజయనగరం లోక్‌సభ స్థానంలో ఒకసారి కాంగ్రెస్, మరోసారి టీడీపీ, గత ఎన్నికల్లో వైసీపీ గెలిచాయి. ఇప్పటివరకు జరిగిన మూడు ఎన్నికల్లో ఒకసారి గెలిచిన పార్టీ మళ్లీ గెలవలేదు. అదే విధంగా ఒకసారి పోటీ చేసిన వారు.. రెండోసారి పోటీ చేసి ఓటమి చవిచూడటం ఇక్కడి ఆనవాయితీగా కనిపిస్తోంది. 2009లో ఎంపీగా గెలిచిన బొత్స ఝాన్సీలక్ష్మి ఆ తర్వాత జరిగిన 2014లో ఓటమి చవిచూశారు. 2014లో ఎంపీగా గెలిచిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గత ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి మూటగట్టుకున్నారు. ఇక ప్రస్తుత ఎంపీ బెల్లానకు టికెట్ వస్తుందా? రాదా? అన్న క్లారిటీ లేదు. ఆయన పనితీరుపై పెద్దగా వ్యతిరేకతగాని, అలా అని అంత సానుకూలత కాని కనిపించడం లేదు. దీంతో బెల్లానను కొనసాగించడంపై వైసీపీ అధిష్టానం తర్జనభర్జన పడుతోంది.వాస్తవానికి విజయనగరం ఎంపీగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరును చాలా సీరియస్‌గా పరిశీలించింది అధిష్టానం. వైసీపీలో మార్పుల ప్రక్రియ చేపట్టిన తొలినాళ్లలోనే మజ్జి శ్రీనివాసరావును విజయనగరం పార్లమెంట్ సమన్వయకర్తగా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఐతే అనూహ్యంగా విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి నియామకంతో విజయనగరంలో మజ్జి శ్రీనివాసరావుకు అవకాశాలు తగ్గిపోయాయి. మంత్రి బొత్సకు స్వయాన మేనల్లుడు అయిన మజ్జి శ్రీనివాసరావుకు ఎంపీగా అవకాశం ఇస్తే బొత్స కుటుంబంలో ఐదు టికెట్లు కేటాయించినట్లు అవుతోంది. ఇది విమర్శలకు కారణమయ్యే అవకాశం ఉండటంతో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరు దాదాపు తెరమరగైందంటున్నారు.ఇక ప్రస్తుత ఎంపీ బెల్లానకు ప్రత్యామ్నాయంగా ఒక్క మజ్జి శ్రీనివాసరావు మాత్రమే కనిపించేవారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ బెల్లానకు అవకాశాలు మెరుగయ్యాయంటున్నారు. మంత్రి బొత్సకు శిష్యుడిగా గుర్తింపు పొందిన బెల్లానకు జడ్పీ చైర్మన్‌తో కొంత గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. కానీ, బొత్స అండదండలతో బెల్లానే ఎంపీగా బరిలో దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారంఇక టీడీపీలో ఎంపీ అభ్యర్థి ఎవరన్నది మిలయన్ డాలర్ల ప్రశ్నగా మారింది. కేంద్ర మాజీ మంత్రి అశోక్ పోటీ చేస్తానంటే.. ఆయనే అభ్యర్థి అయ్యే అవకాశం ఉంది. కానీ, అశోక్ కొంతకాలంగా తన బంగ్లా దాటి రావడం లేదు. అశోక్ కుమార్తె అదితి విజయలక్ష్మి గజపతిరాజుకి విజయనగరం అసెంబ్లీ టికెట్ ఇచ్చింది టీడీపీ. ఆమె ప్రచారం ప్రారంభించినా, అశోక్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. అడపాదడపా మాత్రమే వచ్చి వెంటనే వెళ్లిపోతున్నారు. అశోక్ శైలిని పరిశీలిస్తున్న వారు ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారంటున్నారు. దీంతో విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక టీడీపీకి సవాల్‌గా మారింది.కాస్తోకూస్తో పేరున్న నేతలు అంతా ఎమ్మెల్యేలుగా పోటీ చేయడానికే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఎంపీ అభ్యర్థిగా చాలా మంది పేర్లు పరిశీలిస్తోంది టీడీపీ. అశోక్ పోటీ చేయనంటే, జిల్లా పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని భావించింది పార్టీ. నాగార్జున ఇన్‌చార్జిగా ఉన్న చీపురుపల్లిలో మాజీ మంత్రి గంటా లేదంటే మాజీ ఎమ్మెల్యే మీసాల గీతను పోటీకి పెట్టాలని భావిస్తోంది టీడీపీ. ఐతే గంటా పేరు తెరపైకి వచ్చిన నుంచి అలక వహించిన నాగార్జున పూర్తిగా పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. కీలకమైన ఎన్నికల సమయంలో ఇటు పార్టీ అగ్రనేతలకు.. అటు కేడర్‌కు దూరంగా ఉండటం? పైగా ఇతర ప్రైవేటు వివాదాల వల్ల ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ పక్కన పెట్టిందంటున్నారు.ఇక విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజుతోపాటు తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమాని పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే గీతకు విజయనగరంలో చాన్స్ దక్కనందున, చీపురుపల్లిలో పోటీకి పెట్టాలని ముందుగా భావించింది. ఐతే మాజీ మంత్రి గంటాయే అక్కడ బలమైన అభ్యర్థని సర్వేల్లో తేలిందని అంటున్నారు. దీంతో గీతను ఎంపీ అభ్యర్థిగా పరిశీలిస్తున్నారు. ఐతే ఆమె అభ్యర్థిత్వాన్ని మాజీ మంత్రి అశోక్ వ్యతిరేకిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో ప్రత్యామ్నాయంగా నెల్లిమర్ల టికెట్ దక్కని బంగార్రాజు పేరు తెరపైకి వచ్చింది. నెల్లిమర్ల సీటును జనసేనకు కేటాయించడంతో బంగార్రాజు ఎమ్మెల్యే కలలు ఫలించలేదు. దీంతో ఎంపీ అభ్యర్థిగా బంగార్రాజుకు అవకాశాలు మెరుగయ్యాయంటున్నారు. ఏదైనా సరే నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన వారినే ఎంపీగా పోటీకి పెట్టే అవకాశాలు ఉన్నాయంటున్నారుఇలా రెండు ప్రధాన పార్టీలకు ఎంపీ అభ్యర్థి ఎంపిక సవాల్‌గా మారిందంటున్నారు పరిశీలకులు. మూడు నాలుగు నెలలుగా రకరకాల పేర్లు ప్రచారం జరిగినా, ఇంతవరకు ఎవరికీ గ్రీన్‌సిగ్నల్ లభించలేదు. కొద్దిరోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు.

## విశాఖ సౌత్ పోటీ ఆసక్తికరం

విశాఖపట్టణం, మార్చి 4, విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం విశాఖ దక్షిణం. నగర పరిధిలోని ఈ నియోజకవర్గంలో అత్యధికంగా మత్స్యకార ఓటర్లు ఉంటారు. 2009 నియోజకవర్గాలు పునర్విభజనలో భాగంగా ఇది ఏర్పాటైంది. ఇప్పటి వరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. నాలుగో ఎన్నికకు ఈ నియోజకవర్గం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో 2,76,723 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,35,695 మంది ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు 1,41,011 మంది ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు ఎన్నికల్లో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఒకసారి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని దక్కించుకుంది. నియోజకవర్గం ఏర్పాటైన 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇక్కడ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ద్రోణంరాజు శ్రీనివాస్ విజయాన్ని దక్కించుకున్నారు. ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి కోలా గురువులపై 341 ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు. 2014లో జరిగిన రెండో ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వాసుపల్లి గణేష్‌కుమార్ విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కోలా గురువులుపై 18,316 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2019లో జరిగిన మూడో ఎన్నికల్లోనూ వరుసగా రెండోసారి వాసుపల్లి గణేష్ కుమార్ విజయం దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి వైసీపీ నుంచి పోటీ చేసిన ద్రోణంరాజు శ్రీనివాస్‌పై 3729 ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు. 2024 ఎన్నికలకు ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలు సిద్ధమవుతున్నాయి. కూటమిలో భాగంగా ఇక్కడి సీటును తెలుగుదేశం పార్టీ దక్కించుకునే అవకాశముంది. గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందిన వాసుపల్లి గణేష్‌కుమార్ వైసీపీకి అనుబంధంగా కొనసాగుతూ వస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. అధిష్టానం కూడా ఆయనకే టికెట్ కేటాయించే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థిగా గండి బాబ్జీ బరిలో దిగేందుకు సిద్ధపడుతున్నారు. గతంలో పెందుర్తి ఎమ్మెల్యేగా పని చేసిన ఈయన్ను కొన్నాళ్ల కిందట టీడీపీ ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పెట్టింది. ఆయన ప్రజల్లోకి జోరుగా వెళుతున్నారు. వాసుపల్లి గణేష్‌కుమార్, గండి బాబ్జీ ఇద్దరూ జోరుగా ప్రజల్లో తిరుగుతున్నారు. వీరిద్దరి మధ్య పోటీ ఆసక్తికరంగా ఉండబోతోందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

## టీడీపీ బీసీ డిక్లరేషన్ కమిటీ భేటీ

తాడేపల్లి,టీడీపీ కేంద్ర కార్యాలయంలో యనమల రామకృష్ణుడు అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం జరిగింది. బీసీ డిక్లరేషన్ లో పొందుపర్చాల్సిన అంశాలపై చర్చ జరిగింది. యనమల మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిక్లరేషన్ వుంటుంది. జగన్ చేసిన మోసం నుండి కోలుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే టీడీపీ లక్ష్యం.

# 10న వైసీపీ మ్యానిఫెస్టో



విజయవాడ, మార్చి 4 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా... వైసీపీ అడుగులు వేస్తుంది. ఇప్పటికే 'సిద్ధం' పేరిట భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్న వైసీపీ....మేనిఫెస్టో విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 10న బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద నిర్వహించి సిద్ధం సభలో మేనిఫెస్టో ప్రకటించనున్నారు. మేదరమెట్ల సిద్ధం సభ ఏర్పాట్లు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మేదరమెట్ల సిద్ధం సభలో వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. ఇప్పటి వరకూ వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో ఈ సభలో సీఎం జగన్ వివరిస్తారన్నారు. ఈ సభకు గత మూడు సభలు కంటే పెద్ద సంఖ్యలో సుమారు 15 లక్షల మంది హాజరవుతారన్నారు. మార్చి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని విజయసాయి రెడ్డి అన్నారు. దీంతో మార్చి 10 తర్వాత సీఎం జగన్ నియోజకవర్గాల పర్యటన ఉంటుందన్నారు. 25 ఎంపీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ ముందుకు వెళ్తుందన్నారు. సిద్ధం సభలతో వైసీపీ గ్రాఫ్ పెరిగిందని విజయసాయి రెడ్డి అన్నారు.వైసీపీ గత మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలకే పెద్ద పీట వేసిది. చాలా సింపుల్ గా ప్రజలకు సులభంగా చేరేలా ఉండే వైసీపీ మేనిఫెస్టో కూడా గత ఎన్నికల్లో విజయానికి ఒక కారణమని విశ్లేషకులు అంటారు. ఇదే తరహాలో ఈసారి కూడా వైసీపీ మేనిఫెస్టో ఉండనుందని సమాచారం. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మార్గాలకు ఈసారి మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇస్తారని తెలుస్తోంది. ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి అవకాశాలతో పాటు పేద, మధ్యతరగతి ప్రజలకు ఊతం అందించే సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలు ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగింపుతో పాటు కొత్త పథకాలు ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో ఎదురైన అనుభవాలతో మేనిఫెస్టో రూపొందించామని గతంతో వైసీపీ తెలిపారు. ఈసారి కూడా అదే తరహాలో మెరుగైన మేనిఫెస్టో రూపొందించేందుకు వైసీపీ అధిష్టానం కసరత్తు చేసింది. ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ మినీ మేనిఫెస్టో విడుదల చేసింది. టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదలకు కూడా కసరత్తు చేస్తుంది. దీంతో టీడీపీ-జనసేన కూటమికి ధీటైన మేనిఫెస్టోను రూపొందించాలని సీఎం వైసీపీ భావిస్తుంఈ సభకు 6 పార్లమెంట్ సెగ్మెంట్ల నుంచి జనం భారీగా కదిలి రాబోతున్నట్లుగా తెలిపారు.మనం మ్యానిఫెస్టోలో పొందుపరచబోయే అంశాల గురించి కూడా సీఎం జగన్ సిద్ధం సభలో తెలియజేస్తారు. మేనిఫెస్టో తయారవుతోంది. సరైన సమయంలో రిలీజ్ చేస్తారు. ఆఖరి సిద్ధం సభకు 15లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నాం. 100 ఎకరాల స్థలంలో సభ ఉంటుంది. అవసరం నాలుగోవది, చివరిది మేదరమెట్లలో జరగబోతోంది. చివరి సభను వైసీపీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 6 పార్లమెంట్ సెగ్మెంట్ల నుంచి వైసీపీ కేడర్ ను సమకూర్తి దాదాపు 100 ఎకరాల ప్రాంగణంలో సభ ఏర్పాటు చేస్తున్నారు. 15 లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వైసీపీ నేతలు వెల్లడించారు. సభకు వచ్చే కేడర్ కు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలను సభా వేదికగా సీఎం జగన్ ప్రజలకు వివరించబోతున్నారు.

## మహాసేన రాజేష్ యూ టర్న్..

ఏలూరు, మార్చి 4 పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా నియమితులైన సరిపెల్ల రాజేష్ సంచలన ప్రకటన చేశారు. అవసరమైతే తాను పోటీ నుంచి వైదొలుగుతానని అన్నారు. వైసీపీ కార్యకర్తలు చేస్తున్న దుష్ప్రచారంతో పార్టీకి నష్టం కలగకూడదని.. టీడీపీ-జనసేనపై ఆ ప్రభావం పడకుండా ఉండేందుకు అవసరమైతే పోటీ నుంచి వైదొలుగుతానని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పి. గన్నవరం నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో.. టీడీపీ సరిపెల్ల రాజేష్ (మహాసేన రాజేష్) ను టీడీపీ ప్రకటించింది. ఆ వెంటనే వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో తనపై తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేస్తున్నారని మహాసేన రాజేష్ ప్రకటించారు. కాకినాడ జిల్లా ఉత్తరకంచిలోని తన నివాసంలో ఆయన మీడియాతో కూడా మాట్లాడారు. అంతకుముందు ఒక వీడియో విడుదల చేశారు.ఈ సందర్భంగా మహాసేన రాజేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక సామాన్యుడికి అవకాశం వస్తే వ్యవస్థ ఎలా ఏకమైపోతోందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. తనను అభ్యర్థిగా ప్రకటించి పోటీ చేయడానికి ప్రయత్నిస్తుంటేనే ఇంతలా దుష్ప్రచారం చేస్తున్నారంటే.. ఒకవేళ గెలిస్తే తనను చంపేస్తారేమో అని అన్నారు. తన పాత వీడియోలను ఎడిట్ చేసి తనతో పాటు టీడీపీ జనసేన నేతలను కించపరిచేందుకు అధికార పార్టీ కుట్ర చేస్తోందని అన్నారు. ఏడేళ్ల క్రితం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారని.. ఇది సరైంది కాదని అన్నారు. తన వల్ల పార్టీకి నష్టం జరుగుతుందనుకుంటే తాను వైదొలగడానికి కూడా రెడీ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఆలోచన తనకు ఉందని.. అంతేకానీ, తనకు పదవులు అవసరం లేదని అన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడు అవినాష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడు అనంతబాబుకు ఏ అడ్డూ లేదని గుర్తు చేశారు. వాళ్లు పోటీచేస్తూ.. ప్రచారమూ చేస్తారని.. కానీ మహాసేన రాజేష్ మాత్రం పోటీ చేయకూడదని వాళ్లు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఒకవేళ అధిష్ఠానం తప్పదంటే, పోటీచేసి గెలిచే మొట్టమొదటి నియోజకవర్గం పి.గన్నవరమే అని జరుగుతోంది. రాజేష్ స్థానంలో పి గన్నవరం స్థానంలో మోకా బాలగణపతిని నియమిస్తారని అంటున్నారు. కాట్రేనికోనకి చెందిన మోకా ఆనంద్ సాగర్ కుమారుడు బాలగణపతి.

# అసమ్మతి నేతలపై ఆపరేషన్ ఆకర్ష్...

విజయవాడ, మార్చి 4 ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెట్టింది వైసీపీ అధిష్టానం.. తమ పార్టీ లీడర్లకు టీడీపీ గాలం వేస్తుంటే? ఆ పార్టీలో అసమ్మతులను ఆకర్షించే పని వేగవంతం చేసింది వైసీపీ.. ఈ ఆపరేషన్ ఆకర్ష్‌కు విజయవాడ ఎంపీ కేశినేని నానికి బాధ్యతలు అప్పగించింది.సుదీర్ఘకాలం టీడీపీలో పనిచేసిన ఎంపీ నాని? గత నెలలో వైసీపీలో చేరారు. ఇక అప్పటి నుంచి ఆ పార్టీలో అసంతృప్తిగా ఉన్నవారితో టచ్‌లో ఉన్న ఎంపీ నాని? పార్టీ ఆదేశాల ప్రకారం టీడీపీ అసంతృప్తులను ఆకర్షిస్తున్నారు. రాజోలు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వైసీపీలో చేరడం వెనుక నాని పాత్ర ఎక్కువగా ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో ఉమ్మడి కృష్ణా జిల్లాతోపాటు రాష్ట్రంలోని కీలక నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయిటీడీపీ-జనసేన ఉమ్మడి జాబితాలో టికెట్లు దక్కని నేతలు? ప్రత్యామ్నాయంగా వైసీపీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో సీఎం జగన్ సొంత నియోజకవర్గానికి చెందిన సతీశ్‌రెడ్డి కూడా ఫ్యాన్ పార్టీలో చేరనున్నారని ప్రచారం జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోపాటు, సీఎం జగన్‌పైనా గతంలో పోటీచేశారు సతీశ్‌రెడ్డి. పులివెందులలో టీడీపీ అంటే సతీశ్‌రెడ్డే గుర్తుకువచ్చేవారు. అలాంటి నేతను ఆకర్షించి టీడీపీని దెబ్బతీయాలని భావిస్తున్నారు సీఎం జగన్. అదేవిధంగా ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, వంగవీటి రాధాకృష్ణ, జలీల్‌ఖాన్ పేర్లు వినిపిస్తున్నాయి. అవనిగడ్డ టికెట్ దక్కని బుద్ధప్రసాద్ టీడీపీపై అసంతృప్తితో ఉన్నారు. అవనిగడ్డలో వైసీపీకి కూడా సరైన అభ్యర్థి లేకపోవడంతో బుద్ధప్రసాద్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా ప్రముఖ కాపు నేతగా రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్న వంగవీటి రాధాకృష్ణకు ఎక్కడా టికెట్ కేటాయించలేదు టీడీపీ. ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్న పరిస్థితీ లేకపోవడంతో వైసీపీ రంగంలోకి దిగిందని చెబుతున్నారు. రాధాకృష్ణ వైసీపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. అదేవిధంగా విజయవాడ వెస్ట్ టికెట్ ఆశించిన మాజీ మంత్రి జలీల్‌ఖాన్ వైసీపీ రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డితో కొద్దిరోజుల క్రితం భేటీ అయ్యారు. ఆ తర్వాత లోకేశ్‌తోనూ కలిసారు. ఇలా రెండు పడవలపై పయనిస్తున్న జలీల్‌ఖాన్ తీరు అనుమానాస్పదంగా ఉందంటున్నారు పరిశీలకులు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ టికెట్లు దాదాపు ప్రకటించింది. ఐతే అవనిగడ్డ సమన్వయకర్తగా నియమించిన సింహాద్రి చంద్రశేఖరరావు పోటీకి విముఖంగా ఉన్నారనే టాక్‌తో బుద్ధప్రసాద్‌తో మంతనాలు జరుపుతోంది వైసీపీ. ఇక ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు నూజివీడు టికెట్ నిరాకరించింది టీడీపీ? దీంతో గన్నవరం టికెట్ ఇస్తామని వైసీపీ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. సీఎం జగన్‌ను కూడా కలిశారు ముద్దరబోయిన? ఐతే తాజాగా గన్నవరంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వంశీనే మళ్లీ పోటీ చేసే అవకాశం ఉండటంతో ముద్దరబోయిన వెనక్కు తగ్గారంటున్నారు. ఇక అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతోనూ వైసీపీ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ నియోజకవర్గం జనసేనకు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే పీలాకు నిరాశే ఎదురైంది. ఐతే జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణతో పీలాకు బంధుత్వం ఉందంటున్నారు. దీనివల్ల ఆయన వైసీపీలోకి వెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. ఇక తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శివరామరాజుతో వైసీపీ టచ్‌లోకి వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది.గత ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శివరామరాజు? అప్పట్లో తన సిట్టింగ్ స్థానమైన ఉండిని త్యాగం చేశారు. ఈ ఎన్నికల్లో ఉండి నుంచి పోటీచేయాలని శివరామరాజు భావిస్తే, సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకే చాన్స్ ఇచ్చింది వైసీపీ. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు శివరామరాజు. కీలకమైన నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శివరామరాజును ఆకర్షిస్తే బాగుంటుందనే ఆలోచనతో వైసీపీ సంప్రదించినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్లాన్‌ను గమనించిన సిట్టింగ్ ఎంపీ రఘురామకృష్ణంరాజు వెంటనే రంగంలోకి దిగి శివరామరాజుతో మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది.ఇలా తెలుగుదేశం-జనసేన కూటమిలో అసంతృప్తిగా ఉన్నవారితో టచ్‌లోకి వెళుతున్న వైసీపీ?. వారిని పార్టీలో చేర్చుకోడానికి చురుగ్గా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో టీడీపీ అధిష్టానం కూడా అసంతృప్తులతో చర్చలు జరుపుతోంది.

## ఈ వేలం ద్వారా తిరుమల కానుకలు

తిరుమల, మార్చి 4 టీటీడీ శ్రీవారి భక్తులకు ఒక శుభవార్త చెప్పింది. స్వామివారి హుండీలలో భక్తులు సమర్పించిన వాచీలు, మొబైల్ ఫోన్స్ ను కొనుగోలు చేసుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని ఇస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో స్వామి వారి పై భక్తితో భక్తులు హుండీ ద్వారా కానుకగా సమర్పించిన వాచీలు, మొబైల్ ఫోన్లను మార్చి 13న ఏపీ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నట్టు టీటీడీ ప్రకటించింది. ఇక టీటీడీ వేలం వేసే వాటిలో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్, ర్యాడో కంపెనీల వాచీలున్నాయి. ఐ ఫోన్లు, వివో, నోకియా, కార్బన్, శామ్సంగ్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి. కొత్తవి, ఉపయోగించిన, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 23 లాట్లు, మొబైల్ ఫోన్లు 27 లాట్లు ఈ-వేలంలో ఉంచినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

## ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు




ఆళ్ళగడ్డ ప్రతినిధి మార్చి 04 విభారె న్యూస్ :- ఏ రంగంలోనైనా కష్టపడే వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చు అని జువారి సిమెంట్ డీలర్ శేఖర్ అన్నారు. పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నన్నే బై గారి జిలాన్ తక్కువ సమయంలో ఎక్కువ సిమెంట్ విక్రయించి రికార్డు సాధించాలన్నారు. దీంతో కాంట్రాక్టర్ జిలాన్ కు డబల్ డోర్ ఫ్రిడ్జ్ బహుమతి అందజేశామన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తే వారు మరింత కష్టపడి మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉందన్నారు. అందువల్ల కష్టపడి పని చేసే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కాంట్రాక్టర్ జిలాని భాష మాట్లాడుతూ కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రోత్సాహక బహుమతుల వల్ల మరింత కష్టపడి మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

## పోలిసు స్పందన 77 ఫిర్యాదులు



విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి మార్చి 04-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 77 ఫిర్యాదులు వచ్చాయి.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు మరియు సిఐలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధం

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ అధ్యక్షులు కురువ నాగేష్

విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి మార్చి 04- రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధం గా ఉన్నామని ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ జేఏసీ కురువ నాగేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూల్ లో రజవిహర్ సెంటర్ లో బుదవారం ఉదయం 11 గంటలకు డాక్టర్ బాబా అంబేద్కర్ భవన్లో 2024 ఎలక్షన్ లో పోటీ చేసే వారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ప్రజాసంఘాలు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు లాయర్ సంఘాలు సలహాలు సూచనలు తీసుకొని అందరి నిర్ణయం తో 175 చోట్ల పోటీచేసేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులును గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. 2019 వైఎస్ఆర్ సీపీ పార్టీ మద్దతు ఇచ్చి గెలిపించామని ఇప్పుడు2024 వైఎస్ఆర్ సీపీ పార్టీ మద్దతు ఇవ్వడం లేదన్నారు. కాబట్టి కర్నూల్ లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలు నాయకులు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు లాయర్ సంఘాలు అందరూ రావాలని తేది 6/03/2024 బుదవారం ఉదయం 1 గంటలకు డాక్టర్ బాబా అంబేద్కర్ భవన్లో దగ్గరకి వచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ ఆధవర్యంలో జరుగుతుందని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరత్నం మాదిగ

కర్నూల్ విభారేన్యూస్ :- మార్చి 4 రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం మాదిగ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరత్నం మాదిగ కి డిసిసి అధ్యక్షులు కే బాబురావు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కే బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని, రాష్ట్రంలో దేశంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నా సాయశక్తుల కృషి చేస్తానని ప్రియతమ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలలో కాంగ్రెస్ పాలన వస్తే బాగుంటుందని ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ని



ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్ మొదలగువారు పాల్గొన్నారు.

# పాతపేట హైస్కూల్ లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 4 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన బాలికల అభ్యున్నతి కోసం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డోన్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, డోన్ సిడిపిఓ శంషాద్ బేగం, డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలు. ఆడపిల్లను పుట్టనిద్దాం.పెరగనిద్దాం, చదవనిద్దాం. అని తెలిపారు. అమ్మాయి చదువు అవనికి వెలుగు అని, అమ్మాయిలు చెడు సహవాసం చేయరాదని, ముఖ్యంగా అమ్మాయిలు అనవసరంగా అబ్బాయిలతో మాట్లాడుతూ, వారితో చనువుగా ఉండటం వల్ల వారు మీకు ఫోన్ చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతుంది. అందువల్ల ఆలాంటి అవకాశం ఇవ్వకుండా ఉండాలి. అమ్మాయిలు బాగా చదువుకుని పెరిగితే, వారి కుటుంబానికి అండగా నిలుస్తారన్నారు. బలహీనంగా ఉన్న వారు మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవిస్తారని, ఏదైనా ఆపదలో ఉంటే 100,108 లకు ఫోన్ చేస్తే, మిమ్మల్ని పోలీసులు కాపాడతారని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు అందజేశారు. జడ్జి తంగమణి ని, సిడిపిఓ శంషాద్ బేగం ని పాఠశాల సిబ్బంది శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లీలావతమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్ పరమేశ్వరమ్మ, అనిత, తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# త్రాగునీటి సమస్య కు పరిష్కారం.. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04-1కోటి 81 లక్షల తో6లక్షల లీటర్ల సామర్థ్యంతో శ్రీనివాసనగర్ లో నూతన వాటర్ ట్యాంక్ అలాగే 14.5 లక్షలతో సీసీ రోడ్డు,నిర్మాణానికి భూమి పూజ చేశారు. భవిషత్తులో నంద్యాలలో త్రాగునీటి సమస్యలేకుండా చేస్తామని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 11వ వార్డులో 14.5లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, అలాగే శ్రీనివాసనగర్ లో 1కోటి 81 లక్షల తో 6లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి,బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ, కో ఆప్షన్ సభ్యులు సలాం ముల్ల, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాలకు శాశ్వతంగా అమృత్ త్రాగునీటి పథకాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. దీంతో నంద్యాల ప్రజల త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్లో 5లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ పూర్తి శిథిలావస్థలో ఉన్న పరిస్థితిలో ఆ వాటర్ ట్యాంక్ ను తొలగించి నేడు నూతనంగా భవిషత్తును దృష్టిలో ఉంచుకొని 6లక్షల లీటర్ల నీటిసామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేపట్టామని తెలిపారు. అలాగే పట్టణంలోని రాయల్ కాంపోండ్, హరిజనవాడలో నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలు చేపడుతున్నామని వాటిని త్వరలో ప్రజల త్రాగునీటి సరఫరా చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసేందుకు అమృత్ స్కీం 1.0 ను 154కోట్ల వ్యయంతో పూర్తి చేయడం జరిగిందని, నంద్యాల పట్టణ విస్తరణలో భాగంగా భవిషత్తును దృష్టిలో ఉంచుకొని గోరుకల్లు రిజర్వాయర్ నుండి నంద్యాల చుట్టు ప్రక్కల, అలాగే నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలలో త్రాగునీటిని సరఫరా చేసేందుకు 174కోట్లతో అమృత్ స్కీం 2.0కు సంబంధించిన నిధులు మంజూరు కాబడ్డాయని, అన్ని ప్రక్రియలు పూర్తి అయిన తర్వాత ప్రారభించడం జరుగుతుందని తెలిపారు. దాదాపుగా అమృత్ స్కీం పథకాలకు సంబంధించి 328కోట్ల రూపాయలను వెచ్చించి ప్రజల శాశ్వత నీటి కష్టాలను తీర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో దేశం సుధాకర్ రెడ్డి,మిద్దె రఘురాం,దామోదర్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,జెపి వెంకటేశ్వర స్వామి,వెంకటరెడ్డి,ఆంధ్ర మెడికల్ రమేష్, డా,సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# వైకాపా నుండి టిడిపిలోకి 70 కుటుంబాల చేరిక

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 04 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ తాలూకా టిడిపి నాయకులు భూమా భార్గవ్ రామ్ సమక్షంలో మండలం లోని మిట్టపల్లె గ్రామానికి చెందిన పలువురు వైకాపా నుండి టిడిపిలో చేరారు. వారందరికీ తెదేపా కండువా కప్పి పార్టీలోకి భార్గవ్ రామ్ ఆహ్వానించారు. మీసాల శివుడు, ఓబుళకొండ, కృష్ణయ్య, చిన్న శ్రీనివాసులు, బోయిన ఓబులేసు, దుదేకుల నాగరాజు, మీసాల శ్రీను, శ్రీనివాసులు, గడ్డం కొండయ్య, గడ్డం గోపాల్, గడ్డం సలయ్య, మీసాల గోపాల్ మరియు వారి అనుచర వర్గం 70 కుటుంబాల వారు భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా భూమా భార్గవ్ రానీ మాట్లాడుతూ తెదేపా విధివిధానాలు, మా నాయకత్వం అధికారంలోకి వస్తే తెదేపా ,జనసేన ఉమ్మడి ప్రభుత్వం చేపట్టే సూపర్ సిక్స్ పథకాలు నచ్చి చేయడం జరుగుతుందన్నారు. వారందరికీ తాము అండగా ఉంటామన్నారు.



# శివ స్వాములకు అన్నదానం

### పూర్వ జన్మ సుకృతం అభిరుచి మదు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04-.మహా శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని శివ స్వాములకు అన్నదానం చేయడం పూర్వ జన్మ సుకృతం అని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివ స్వాములకు గుండాల మధుసూధన్ రావు ( అభిరుచి మదు) సతీమణి మాధవీ లత,కుమారులు మనీష్ చౌదరి,శ్రీకర్ చౌదరి,తల్లి శేషమ్మ ల అధ్వర్యంలో 500 మంది శివ స్వాములకు అన్నదానం చేశారు.అభిరుచి మదు స్వాములకు స్వయంగా వడ్డించి,బిక్ష తీసుకున్న స్వాముల విస్తరలను స్వయంగా తీసి,గంపలో మోసి బయటవేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల చుట్టూ శైవ క్షేత్రాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.ప్రధానంగా శ్రీశైలం,మహానంది పుణ్య క్షేత్రాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.మహా శివరాత్రి పండుగ కు కర్ణాటక,తమిళనాడు కు చెందిన భక్తులు అనేక మంది నడుచుకుంటూ వస్తారని అన్నారు.కాళ్ళకు బొబ్బలు ఎక్కుతున్నా,సంచిపట్టలు కట్టుకొని కాలినడకన స్వామివారిని దర్శించుకుంటారని అలాంటి శివ భక్తులకు అన్నదానం చేయడం పూర్వ జన్మ సుకృతం అన్నారు.శివ స్వాముల సేవ చేసుకునే భాగ్యం లభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ స్పందనలో 105 వినతులు

### జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04-జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారాజిల్లా కలెక్టర్తోపాటు డిఆర్ఓ ఎ.పద్మజ, ఇతర జిల్లా అధికారులు ప్రజలనుండివినతులనుస్వీకరించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపైప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాణ్యతతో పరిష్కా రం చూపేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో వచ్చిన ప్రజా ఫిర్యాదులపై సంబంధిత మండల అధికారులు కూడ పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 105 మంది అర్జీదారులు తమ సమస్యలపరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పిం చారు. ఈ సమస్యలన్నీవితిన్ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## మున్సిపల్ స్పందనకు రెండు వినతిపత్రాలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 04-:-వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందన ద్వారా ప్రజల నుంచి అందే వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో పట్టణంలో ఉన్న ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆయన వివిధ అంశాలపై రెండు వినతిపత్రాలు సమర్పించారని అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ నిరీక్షణ ఉన్నారు .




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190